శ్రీ కాశీ విశ్వనాథ శతకము

13347

శ్రీ కాశీవిశ్వనాథశతకము.

ఇది

బ్రహ్మశ్రీ శ్రీపతి భాస్కరశాస్త్రిగారిచే

రచింపబడెను

రాజమహేంద్రవరము.

క్వీన్ ప్రెస్, రాజమండ్రి.

వెల 0-3-0.　　1922.　　కాపీరైట్.

బ్రహ్మశ్రీ శ్రీపతి భాస్కరశాస్త్రిగారు.

శ్రీగురుభ్యోనమః

శ్రీ కాశీవిశ్వనాథశతకము.

***

శా॥ శ్రీలీలాజలజంబుచేకొని దరస్మేరంబుతో విప్పుచున్।
హేలన్ముచ్చుకొనంగ జేయుచును గౌరీచూచి తేయంచునీ।
వాలుంజూపుల సోయగంబనుచు సేబాసంచు నవ్వింతు వౌ।
శ్రీలక్ష్మీశ్వరపూజితాంఘ్రియుగ కాశీవిశ్వనాథప్రభూ॥ 1

శా॥ ఆదిన్నీసుతువామలూరుతనయున్ వ్యాసుఁ గుహుఁ బాణుఁ గా।
ళీదాసుఁ భవభూతి మాఘుకవి మూళిన్నస్తుయ దిక్కునన్।
మోదంబొప్పగవాయు సూనుమది కేల్మోడ్పుల్ సమర్పించి నీ।
శ్రీదివ్యాంఘ్రులు భక్తి నెన్నదను కాశీవిశ్వనాథప్రభూ॥ 2

శా॥ అద్వైతంబు నిషేధమంచును విశిష్టాద్వైత నిష్కర్ష చే।
విద్వద్ధర్మము విస్తరింతురు లసద్వేదార్థముల్ గానకే।
యద్వా తద్వయటంచు వాదమతులై యాచార్యులై నట్టినీ।
చేద్వైతాత్ములు గాంత్రునిస్మదిని కాశీవిశ్వనాథప్రభూ॥ 3

మ॥ వరవిశ్వోద్గతిహేతువై పరమగోప్యంబై లసన్మోక్షపుం।
డెరువై యైహిక భోగభాగ్యముల తృప్తిన్గొల్పు దివ్యామృతో।
త్కరమై సర్వజగద్వినోదమయి వేడ్కల్ గుల్కు పంచాక్షరీ।
స్థిరమంత్రం బమరద్రుమంబుగద కాశీ॥ 4

మ॥ సతతాబ్జాసన మూలపీఠమున కంజాక్షైక పాన్నట్టమం।
చితమై శోభిలనూర్ధ్వభాగమున సాష్ణిత్వప్రభావంబువి।
స్ఫురితతేజోనికరంబునొంది మహితారూఢామితాసం-
క్షితమా చిన్మయలింగమూర్తి విర కాశీ॥

మ॥ కరుణాసాగరు లాశ్రితావనులు దీర్ఘాయుష్కులామోద సం।
దరకాంతాభిరతుల్ సుఖోన్నతులు గోత్రామోద పుత్రప్రపౌ।
త్రరమాయుక్తులు సర్వకార్యజయభద్ర ప్రజ్ఞులానందసు।
స్థిరులున్ నీపదభక్తులేగదర కాశీ॥ 6

మ॥ ఘనగంధద్విరదాశ్వ సంకలిత దుర్గాఢ్యక్షు లక్షీణశో।
భనులత్యంత ధనాధికారు లలఘుప్రావీణ్యులిష్టార్థసి।
ద్ధివిధుల్ సద్గుణులున్ చిరాయువులు శ్రాంతిప్రౌఢులున్ నిన్నుగొ।
ల్చినవారేగద వీరలందరును కాశీవిశ్వనాథప్రభూ॥ 7

మ॥ నిగమంబభ్యసియించి శాస్త్రియవధానీయన్న నోహోయనున్
మొగమాటింపక నజ్ఞుడై ద్విజుడుతన్మూలంబు నీవంచు స।
ర్వగమంత్రార్థము నీవటంచు గురు పత్పద్మంబులన్ పూజజే।
సిగదానిన్ గని బ్రాహ్మణుండగును కాశీ॥ 8

మ॥ లలితోదారత ప్రాగ్ధరాధర ముఖోల్లాసంబు యామ్యాద్రి ని।
స్తులశీలత్వము పశ్చిమాచల గుణాస్తోక ప్రకాశం బుదీ।
చిలసచ్ఛైలనిధి ప్రదంబు సుజన శ్రేణీష్టదంబయ్యె భా।
సిలె నీకీర్తి సుధామహాంబునిధి కాశీ॥ 9

మ॥ స్వరని శ్రేణి సవర్ణ భవ్యరససాహస్రార రాజీవ పం।
జరమధ్యస్థ గుణత్రయోల్లస మసీషానంద భాషారస।
స్ఫురణామోద విశుద్ధహంసమయ భూషోల్లాస సత్కీరసు।
స్థిర తేజోద్భుత లింగమూర్తి విర కాశీ॥ 10

మ॥ గిరిజాతాధర పానశోభితరతి క్రీడామయోల్లాసినై ।
కరుణాంతఃకరణానుసారివయి భక్తాభీష్ట సంధానినై ।
పరమానంద మరందమున్ గొనిన శ్రీపంచాక్షరీ పద్మసు।
స్థిర భృంగాద్భుత లింగమూర్తి విర కాశీ॥ 11

మ॥ నతకల్పద్రుమ శోభితాయ సతతానందాయ శాంతాయసు।
స్మితనీరేజ నిభాననాయ త్రిజగత్సేవ్యాయ భవ్యాయ తే।
వితవాణీశరమేశ్వరాయ సదసద్వేద్యాయ సాంబాయ ర।
క్షితలోకాయ నమోస్తుతే వినుత కాశీ॥ 12

శా॥ నవ్యప్రాభవయుక్త వాక్చతుర విన్నాణస్తుతి ప్రోల్లస।
త్క్రవ్యాదారిపముఖ్య సన్ముకుటరేఖానీలరత్నాళి సం।
భావోంకార ఝణం ఝణ శ్రుతి వచః ప్రామాణ్య గణ్యంబులై ।
సేవ్యంబుల్ భవదంఘ్రిపద్మములు కాశీ॥ 13

శా॥ శ్రీవాణీశముఖోన్ముఖోక్త సహరిస్సేంద్రాక్షరేత్రిశ్రుతి।
ప్రావీణ్య ప్రతిభాసమాధి చతురారాద్ధైక్య సాధ్య క్షుచి।
ద్భావోదీరిత నిర్వికల్పక పరబ్రహ్మంబు నీపాద సం।
సేవానంద రసంబు సాంబశివ కాశీ॥ 14

శా॥ కామక్రోధములన్ జయించి నిజభక్త శ్రేణి నీపాదముల్ ।
క్షేమాయుర్ధన కీర్తి వృద్ధిగలుగన్ సేవించి ధన్యాత్ములై ।
శ్రీమద్భవ్యతను ప్రశస్తులగువారే సౌఖ్యవారాశి వీ।
చీ మధ్యంబున దేలియుందురు కాశీ॥ 15

శా॥ ఖ్యాతిఁ సద్గురుపాద పంకజ నమస్కార ప్రసంస్కార సం।
జ్ఞాతీతైకసునీల మోదమయి ప్రజ్ఞానంద లింగాఖ్యమా।
నీతత్త్వంబు గణింతురార్య లెదలోఁ నిన్జూచి హర్షించి ముం।
జేతన్ కంకణమూల్లు సాంబశివ కాశీ॥ 16

శా॥ అర్ణోరాశి మహోవటచ్ఛదశయానాంభోజ నేత్రోల్ల స।
త్కర్ణోంకారరవోక్త విశ్వాకృతిసక్త పరిస్ఫుటవ్యక్తి స్వా।
వర్ణస్మేర ముఖారవిందుడవు నిన్వర్ణింప శక్యంబె వి।
స్తీర్ణ ప్రౌఢ గభీరుడా భళిర కాశీ॥ 17

శా॥ స్వారాజ్యంబు బలారికిచ్చి యికదాస శ్రేణి నేలాగు భా।
గ్యారూఢంబుగ జేతువంచు నిజపాదాబ్జంబులన్ మ్రొక్కు రం।
క్షోరాజుఁ జెలికాడటంచు స్వగిరిస్థుంజేసి నావా కృపా।
క్షీరాంభోనిధివయ్య సాంబశివ కాశీ॥ 18

శా॥ భావాభావసుమధ్య గోచర పరబ్రహ్మాను సంధాన సం।
భావానంద మిళింద సుందర సుధాస్పందార విందాభముఁ।
నీవంచున్ సదసద్వివేక చతురోన్నిద్రోక్తధీ మోక్షుల।
క్ష్మవర్యుల్ మదినిన్గణించెదరు కాశీవిశ్వనాథప్రభూ॥ 19

మ॥ వ్రతదీక్షారతుఁడైన దురంతశమనార్భాటంబు లక్షింప కు।
స్నాత మృత్యుంజయ కావవేయనుచు నిన్గౌగింట బంధింప స।
ప్రతిఘుఁ దండించి ద్రోచిబ్రోచితివి మార్కండేయునిన్ నిశ్చ ల।
స్థితమాహాత్మ్య ధురంధరుండవుర కాశీ॥ 20

మ॥ ఘనుఁడౌ దాత యొసంగుదాన మతియోగ్యంబై ప్రకాశించునో।
య్యన సత్పాత్రుని జెందినంత నతిహేయంబై ప్రకాశింప న।
న్యునియందైనను శుక్తి జెంది విలసన్ముక్తావళీభూషలౌ।
చినుకుల్ సైకతమొంద వ్యర్థమగు కాశీ॥ 21

మ॥ వరబుద్ధీంద్రియ జాలముల్ ప్రకృతిలో ప్రజ్ఞాకృతిన్ జెంద న।
త్సరణిన్ క్షేత్రగుఁడైన జీవుఁడును సంధాన ప్రభావైక వి।
స్ఫురణన్ బ్రహ్మమునొంది జన్మమరణంబుల్ బొందఁ డానంద సు।
స్థిరుఁడాచార్య కృపాకటాక్షమున కాశీ॥ 22

మ॥ శ్రుతిసీత ప్రతతిప్రశస్త గురుకారుణ్య ప్రభావోక్త వి।
శ్రుత బింబప్రతిబింబ పూషజల సాదృశ్యత్వతాదాత్మ్య సా।
క్షిత కైవల్య సుధాపయోధియుత శాఖాచంద్రమన్యాయ రా।
జితలతత్త్వార్థరతి ప్రసన్నుఁడవు కాశీ॥ 23

మ॥ అతులాఖండ పయోధి నీవయి త్వదీయాంశోల్ల సత్ఫేన సం।
ప్రతతిన్ గర్భరమల్లిహస్తులుగ భాస్వల్లోకముల్ దద్ద జీ।
వతను శ్రేణిమెలంగఁగూర్చి విలసత్ప్రజ్ఞాన విస్ఫూర్త్య నా।
రతత స్థైర్యభవద్విలాస మహిమన్ బ్రహ్మాండ కోట్లింపు సీ।
స్థితిఁ దోయదిత శంఖపంక్తులన కాశీ॥ 24

మ॥ అవితాజాండ కటాహకోటి పృథుగర్భాగార ధౌరంధర।
ప్లవపాథోధ్యమితోర్మి కోల్లసితడోలక్రీడ కృతప్రాభవో।
త్సవభక్తామర కల్పభూజ దరహాసవ్యక్త కారుణ్య భా।
షివి, పార్వత్యుపగూహనాదృతివి కాశీ॥ 25

మ॥ పవనాశిద్విసహస్రజిహ్వలును భవత్పాదాబ్జముల్ వాక్కులన్।
స్తవమున్ జేయనశక్యమౌటవల యత్నంబూనియుండంగ ని।
న్నెవరయ్యా నుతిసేయనోపుదురు నీవే మెచ్చి బ్రోవన్వలెన్।
శివ నీరేజభవార్చితాంఘ్రియుగ కాశీ॥ 26

మ॥ కరుణాపాంగ లసజ్జటామకుట భాగ్రత్నాంచితాలంకృతా।
స్ఫురదామోద పతంగసంగసద సత్పూర్ణప్రభానంద సా।
గర చిద్రూపతరంగ భక్తహృదయాగారాబ్జ సారంగ సు।
స్థిరలావణ్య శుభాంగసాంబశివ కాశీ॥ 27

మ॥ సతికృద్భక్తజనాంతరంగ పరమానందాబ్జ రోలంబ చుం।
బిత గౌరీరమణీవిలాస సుచితాభీష్టప్రదోద్యద్దతా।
మృతధారాధరబింబ భూషితదర స్మేరాననాలంబ ర।
క్షితబ్రహ్మాండ కదంబ సాంబశివ కాశీ॥ 28

మ॥ భూతప్రోద్భవకారణుండవయి సంభూతాఖిలాకార వి।
ఖ్యాతిన్ బొంది గరిష్ఠశౌలతి జాగ్రిచ్చిన్మయానంద స।
ద్వ్యాప్తిన్నిల్పితి విజ్జగంబులని నిన్వ్యాఖ్యానించు వేదంబులో।
సీతారామనుత ప్రభావశివ కాశీ॥ 29

మ॥ కరపద్మంబులు మోడ్చి నీకు నె నమస్కారంబు లర్పింతు సుం।
దరహాసాయ ఘృణాకరాయ పరమానందాయ గౌరీసమా।
దరభావాయ రమాధిపార్చిత పదద్వంద్వాయ భర్గాయ సు।
స్థిరమోదాయ సమస్తవాయ యని కాశీ॥ 30

శా॥ అజ్ఞానంబుహరించు సద్గురుని పాదాబ్జంబులన్ మ్రొక్కి త|
త్త్వజ్ఞానామృతమెల్ల గ్రోలి నిజమై కోర్కెల్లనిత్తౌ సతమున్ |
ప్రజ్ఞాకారత నెక్కుధన్యుడు మహాత్మోపేతన్ బ్రహ్మించు త|
జ్జ్ఞానాపథమందు నీవశివ కాశీ |

మ॥ ఫలముల్ కోరినయట్టివారలకు శుభసద్ధర్మ [illegible] కాశీకల్పక|
ల్పలతాభంబును కామధేనువను సత్పుంచాలికిన్ మంత్రముల్ |
న్నిలసిల్లన్ జపయించు ధన్యులకు సిద్ధా [illegible] చుసం|
చెలమిన్ సద్గ[illegible] లుగ్గడించుదురు కాశీ |

ఉ॥ సతభక్తాన [illegible] కల్పభూజము యమందానంద సందోహ సం|
స్థిత మాదిత్య సుఖప్రదంబు [illegible] సద్వైకు [illegible] |
చిత్త శృంగార వృక్షాంకపాలిమున్నై [illegible] |
స్మిత కారుణ్యసుధా పయోధి శివ కాశీ |

మ॥ అలఘు ప్రక్రియ [illegible] కమునందా [illegible] విద్య [illegible] సం|
కలితంబైన చిదాత్మయందు శబ్దై కక్షగా [illegible] మ|
[illegible] ల వారాశిమునింగ దేలుచు మనోల్లాస విస్ఫూర్తి భా|
సిలు ధన్యాత్ములు నిన్నుగాంచరట కాశీ॥

శా॥ సూక్ష్మ పద్మములందు కుండలి సుషుమ్నద్వారసాధాగ్ర సం|
దీప్తమ్మెల్ల వదెల్పి సత్వరస సంప్రీతిపత్తిన్ చిత్త త|
త్ప్రాజ్ఞ ఘటించి నిన్నుమదిలో భావింతురానంద [illegible] |
[illegible] లునేశనాంబశివ కాశీ॥

శా॥ ధ్యాతృధ్యాన పదప్రసాదములు శ్రుత్యాధార సన్మోదముల్।
జ్ఞాతృజ్ఞాననిధాన వాదములు విజ్ఞానామితాహ్లాద సు।
జ్ఞాతాంచద్భవదీయ పాదములు ప్రజ్ఞానంద భక్తావళీ।
చేతోమోదములౌర సాంబశివ కాశీ॥ 36

శా॥ శీతాద్ర్యాత్మజపాల చంద్రసుకళాసీమంత భూషామణీ।
వ్రాతాబ్జాళి సమేక్షణస్ఫురణ శుంభత్రైపథ గంభీర వా।
క్చాతుర్య ప్రదచంద్రికాభదరహాసాలింగ నోత్సాహ సం।
స్ఫీతానంద ఘృణాపయోనిధివి కాశీ॥ 37

శా॥ నిత్యా నిత్యపదార్థతత్త్వ సదసన్ముద్రప్రభాజాగరీ।
ప్రత్యగ్ధీమహదైక్య ధీయుతగుణప్రాకార సాకార సం।
స్తుత్యానంద సుధాపయోధి శశిదీప్త్యుద్య ద్జగత్సంభ వ।
స్థిత్యంతాదమలీల సాంబశివ కాశీ॥ 38

శా॥ అక్షీణాశ్రిత కల్పవృక్ష గిరిజాధ్యక్షా లసద్వీక్ష వి।
శ్వాక్షావాహన కృష్ణహేక్షసుర రక్షాభవ్యదీక్షక్రమా
సక్షామందసనంద సుందరమరందానంద నిష్యంది కం।
జేక్షాంచత్కరుణా కటాక్షశివ కాశీ॥ 39

మ॥ ఘననాడీ నివహంబెఱింగి హఠయోగాభ్యాస విన్యాస వా।
యునిరోధంబున మూట రెంట నొకటై యున్నట్టి మార్గంబుదా।
టినపిన్నాబ్జనివాస భృంగతను నిన్ చెందంబునన్ జూడవే।
ర్చినవాడే చిరకాలజీవిగద కాశీ॥ 40

ఫ -

మ॥ తనలోనొక్క ముహూర్తమాత్రమున నిన్ ధ్యానించు పుణ్యాత్ము
టను వాత్సల్యముతోడ నేగుదువు పాపిష్ఠాది త్రికాలంబు లం|
దు నినున్ గాంచిన నిష్టసంపదలు భక్తుల్ గొందు రాశ్చర్యమా|
ఘనటుల్ గాంతురె నీలసన్మహిమ కాశీ॥

మ॥ నినునిందించి హరిన్ భజించి హరినిన్నిందించి నిన్ బ్యాజఁజే|
సిన మూఢాత్ములు రౌరవాదికములన్ జీకాకుతో నుందు రం
చును వేదంబులు శాస్త్రముల్ దెలుపనజ్ఞుల్ భ్రాంతులయ్యుం గ
ద్వనటుల్ మోక్షపదం బెటుల్ గుదురె కాశీ॥

మ॥ సరసంబున్నదె మాట సజ్జన విశేషంబున్నదే పేట రా|
జ్యరమ స్మరన్నదె కోట మాంత్రిక ఫలభావ్యంబై సదేహోట సీ|
చరణాబ్జంబుల భక్తి నెమ్మదిని నిచ్చల్గల్న దేపూట సు|
స్థిరచంద్రాంకకిరీట సాంబశివ కాశీ॥

మ॥ అరిషడ్వర్గము ద్రుంచి నెమ్మనమునాత్మాకారలక్ష్యంబు సు|
స్థిరతున్ గాంచి గుదించినారిస పరాగోద్దీరితానంద సా|
గర నీచీవిభవంబు పెంచి తత్సుధసమగ్రప్రీతి పూరించు సు|
స్థిరుఁ డార్యుండు భవుండు శంకరుఁడు కాశీ॥

మ॥ ఘనముక్తిస్నదె తేరు భూసురసమగ్రం బైనదే యూరు స|
జ్జనులౌనన్నదె సౌరు సత్యమునివాసం బైనదే నోరు కొ|
ల్వనుఁ గూర్చున్నదె శౌరు చిత్తమున నిన్ బూజించి ధ్యానంబు
న నదే పేరు జోహారు సాంబశివ కాశీ॥

మ॥ గిరులన్మేరువు పెద్ద దేవతలవాగీశుండు నెయ్యారఁ బెద్ద స।
త్వరకున్ దార్క్ష్యుఁడు పెద్ద సాగరములన్పాలవెల్లియా పెద్ద సుం।
దరులన్ విష్ణుడు పెద్ద తాపసుల సంధానంబులన్ సద్గురు।
స్థిరపాదాబ్జ యుగంబు పెద్దగద కాశీ॥ 46

శా॥ ప్రాణాయామదృఢాత్మ నిష్ఠిత లసత్ప్రీ చ్ఛన్నవాడీ పరి।
జ్ఞానగ్రాహకతా విశేషమున షట్చక్రంబులన్ దాటి తే।
న్మాణిక్యోజ్వల సౌధమెక్కి పరిపూర్ణానందయోగీశ్వరా।
శ్రీఖల్ నిర్గునిధన్యులౌదురట కాశీ॥ 47

శా॥ సీనామంబుజపించి నెమ్మనములో సిద్ధ్యాసమున్ జేసి వి।
జ్ఞానంబాత్మ గురూపదేశమహిమన్ సాధించి బోధించి బ్ర।
హ్మానందానుభవాబ్ధి దేలి ఘనుఁడై సంయోగ్య భవద్భక్తుఁ డౌ।
శ్రీశప్రౌఢ కటాక్షసాంబశివ కాశీ॥ 48

మ॥ పరిభక్తాళికభీష్టసంపదలొసగ్న్ శాశ్వతంబాల స।
ద్విరుదున్బూని ఘృణాసముద్రుఁడనుచు ఖ్యాతింజెంది గౌరీమనో।
హరరూపంబు వహించి లోకములఁ బ్రోవన్నాపనితో భక్తను।
స్థిర కారుణ్యసుధాపయోనిధివి కాశీ॥ 49

మ॥ కిరిడౌ విష్ణుఁడు హంసరూపమున వాగీశుండు నీరూపమున్
బరిమాణింప రసాతలంబు దివియున్ప్రాపించి యాద్యంత మెం।
దరియన్లేకనుతింప బ్రోచితివి వాత్సల్యంబునన్ భక్తు సు।
స్థిర కారుణ్యకటాక్ష సాంబశివ కాశీ॥ 50

మ॥ అనుమానింపఁబనేమి వేదముల వేదాంగంబులందుం బురా
తనకావ్యంబులయందు శాస్త్రములతీర్థక్షేత్రమంత్రంబు ల
దను యంత్రంబులపుణ్యభూములను నెంచుం భక్తినూహింపనే
ర్చిన నీవేగద కేశవాభినుత కాశీ॥ 51

మ॥ ధనగర్వంబునకొందఱుం బ్రబలవిద్యాగర్వులై కొందఱుం
ఘనమర్యాదలటంచు కొందఱును దీక్షాఢ్యశీలురై కొందఱుం
నినుఁజింతింపరు మూఢులౌటమదిలో నీపాదయుగ్మంబు గాం
చినమస్కారమొనర్చధన్యుఁడగు కాశీ॥ 52

మ॥ కనుదోయిన్ముకుళించి సత్యవినిరీక్షాసక్తుఁడై వందరి నా
డినిరోధించి సుషుమ్ననొంది దృఢమూలాధారంబునం భక్తిగా
య్యనినీపాదసరోజయుగ్మకము భవ్యాసక్తులై యుండి సా
చ్చినభక్తస్తుతి సేయుచుందురట కాశీ॥ 53

శా॥ బద్ధస్పర్ధల టప్పు టప్పనియనత్పాండిత్యముల్ ప్రాని వి
ద్వద్వర్గంబుల ధిక్కరించి శ్రుతిసూత్రవ్యాఖ్యలన్ జూచి దు
ర్బుద్ధ్యన్వాదము సేయుచుందురు మూర్ఖుల్ పండితాఢ్యాళులౌ
శుద్ధాంతంబుల విశ్వసింపరుదురా కాశీ॥ 54

మ॥ సనకాదుల్ శుకుఁడుం ఘనుల్గనుక ప్రజ్ఞానంపుతైనంబు ని
మ్మనుజుల్ చంచలచిత్తులౌ నేనుల సామ్యంబంచునూహించినం
సనకాదుల్ ఘను లౌరు చపలు లౌసర్వజ్ఞ[illegible]సిమా ని
[illegible] పంచీకరణ ప్రభావము కాశీ॥ 55

మ॥ ధ్రువమహా నీపదపద్మయుగ్మకము చేతోబ్జంబు గీలించి యో।
గవిమానాబ్జనిధానమూని యకలంకానంద సౌధాగ్రమం।
దవికల్పస్థితి నాత్మ నాత్మ కనుసంధానింత్రు సత్పండితుల్।
శివజీవైక్య సమాధిపద్ధతుల కాశీ॥ 56

మ॥ స్తవనీయుండ్వాసువస్తు నీవ స్తవ కృత్కాలంబునీవే తరు।
త్సవమూలాగ్రణినీవ, తత్కృత సమాంతర్యామినీవే, నినున్।
స్తవమున్ జేసెడి వాఁడనీవనుచు వేదంబుగ్గడించున్ భవా।
శివ నీ రేజభవార్చితాంఘ్రియుగ కాశీ॥ 57

శా॥ చూపుంగ్రాచెడకచూచు, చూపరులజూచుం జూపుకోఁజూపులం।
జూపట్టుం దనుజూచుచూపు తనుజూచుం లోనెలిం జూపుచున్।
జూపుంజూచిన చూపు చూపుచునుజూచుం నిశ్చలానంద ని।
ర్లేపాంతర్విలసద్భవస్మహిమ కాశీ॥ 58

మ॥ తనువొప్పంగ నినుస్గనుంగొని యమందానంద బిందూల్ల స।
ద్ఘన నిర్వాసన నిర్వికల్పపరమాత్మారూఢ సోహంపదం।
బున పౌనర్భవశూన్యులౌదురట సమ్బుద్ధుల్ చిరాయుష్కులై।
చనటు న్నీ మహిమొల్లరుంగుదురు కాశీ॥ 59

మ॥ ఘనుఁడై యింద్రియఘోటకంబుల విరాగంబన్న కళ్లెంబునం।
జనకుండన్ మరలించి చిత్తగథమున్ స్థైర్యంబుతో నిల్పి దృ।
ష్టిని కూలాబ్జసుమాలికల్ బెనచియూచార్యోక్త లక్ష్యంబుఁజూ।
చిన సోహం మెఱుంగవచ్చునట కాశీ॥ 60

శా॥ చేపల్ సేరు గజాళి స్పర్శ ఘననాళీ సోకిన నావంబు భృం।
గీపవాళితము సౌరభంబు విమలాల్ కేలిన్ భ్రమించోరి స।
ల్లాప క్రీడలసాక్ష్య మానవుల కెల్లన్ గాంచ శక్యంబు నీ।
శ్రీపాదాబ్జయుగంబుఁగొల్వవలె కాశీ॥ 61

శా॥ భావాబ్జంబున నిన్ను నిల్పి విలసత్పాద్యంబుల స్నాపికల్।
సేవంతుల్ మొదలైన పుష్పములఁ బూజించి చక్కన్ పాద్యాది స।
ద్భావంబర్పణ సేయు భక్తవరదుస్తారాఘవారాశి నే।
సేవల్ నావ లటయ్య సాంబశివ కాశీ॥ 62

మ॥ భవసాగ్రోధిక నావ సద్గురుపదాబ్జాసూక్ష విజ్ఞాన చి।
ద్భవనాగారవిలాస దీపిక కాక్షీ లాంచితానంద సం।
ఘు వినోదంబుల సేవ సేవ తవభక్తుల్ సేతురామోదమొం।
చి విశేషించి నినుఁ గాంచింతురంట కాశీ॥ 63

మ॥ గిరిజానాథ మహేశ శంకర భవా గీర్వాణవంద్యా ఘృణా।
కర కైలాస నివాస రమ్యఘనకాంగా భక్తమందార సుం।
దర మందస్మిత సత్కపోలయుగ నిత్యానంద సర్వజ్ఞ సు।
స్థిర దామోదర సేవ్య సాంబశివ కాశీ॥ 64

మ॥ నిను సేవించుట కెల్ల జీవులకు నిర్నిద్రప్రభావంబునన్।
తనువుల్ సాధనమిచ్చె నందులకుఁగ కత్యంత కృపావంతుడై।
నినుఁ జింతింపరు మూర్ఖచిత్తులగుటన్ నీపాదముల్ భక్తిగొ।
ల్చిన వారెల్ల కృతార్థులౌదురట కాశీ॥ 65

మ॥ ముదమొప్పన్ శివనామ మంత్రపఠనంబున్ జేయుధన్యాత్ములన్।
సదయాంహ్లాదముతోడఁ బ్రోతువట నిచ్చల్ జ్ఞాన విజ్ఞాన సం।
పద కీర్త్యాది కషడ్గుణాభరణ భవ్యాశర్వ గౌరీశ్వరా।
చిదచిద్రూప మహేశ సాంబశివ కాశీ॥ 66

మ॥ గిరిజామోద కృతస్మితారకము పంకేజప్రభాపూరముం।
కరుణాధారము శాంతిసార మురుభక్తాభీష్ట సంధాన సుం।
దరమౌ నీదుముఖారవింద మెదలో దర్శింతు రానంద సు।
స్థిరకారుణ్య సుధాపయోనిధివి కాశీ॥ 67

మ॥ పరమానంధ సుధాలవాలమునఁ దాభక్తావళీ సేవ్య భ।
వ్యరసాస్వాదరసాయనంబు శ్రుతిసంభావ్యంబు నీపాద సే।
వ రమానాధపయోజ గర్భముఖ సేవ్యా శాంత విశ్రాంత సు।
స్థిర కీర్త్యామరకల్పభూజశివ కాశీ॥ 68

శా॥ బీజాంతర్గత భూజముం బలె మహాబ్రహ్మాండకోటీయుత।
భ్రాజిష్ణుత్వముబూని లోకముల నుత్పాదించు లోఁగొంచుఁదా।
నోజన్లో వెలినుంచు రక్షణముసేయుం వాఙ్మనోతీతహం।
సీజాగ్రద్విలుఠద్భవన్మహిమ కాశీ॥ 69

శా॥ కాయంబుం దృఢమైన తెప్పగొని యోగిజ్ఞానహస్తంబులం।
మాయామేయ తరంగముల్గడచి బ్రహ్మానందవారాశి నిం।
పై యున్నట్టి సుధామణింగొనుట కాచార్యాంజసంబేకదా।
శ్రేయఃప్రాప్తికనైక కీలకము కాశీ॥ 70

శా॥ చేయంగూడని కార్యముల్మరువ కక్షీణంబుగాఁ జేయుటల్।
జేయంగూడిన వెల్ల మానుటనువారిఁ దప్పులౌ నెంపు తె।
త్ప్రాయశ్చిత్తము నీశివద్వయ మహాద్వర్ణంబులౌ నయ్య సు।
శ్రేయఃకారణనామ సాంబశివ కాశీ॥

మ॥ మతివాఙ్మస్తపదోదరాంగముల పల్మారక్షతిన్ జేయు దో।
ష తతిన్నిభజనార్క దీప్తఁ బగనాచ్ఛాదింప నిర్ఘోషణ వా।
సతతాచార్య కృపాకటాక్షమున బ్రహ్మసంద్రష్టై యుండు ల
క్షిత బ్రహ్మాండ కదంబ సాంబశివ కాశీ॥

మ॥ ఎఱుకన్నేర్చిన వారెఱుంగుదురు నిస్స్వేదాంతభావంబులం।
దెఱుకన్నీవ యెఱుంగుదియ్యెఱుక వారేనిప్పుగాఁ జూచునే।
ర్వెఱు గన్నేర్చిన నేర్పెఱుంగుదువు గర్వఘాతులేలాగు సం।
బెఱుగ నేర్తురు నీలసన్మహిమ కాశీ॥

మ॥ పరమామ్నాయ పదాగ్రగోచర పరబ్రహ్మాను సంధాన బం।
ధుర పుష్పంధయచిత్త పద్మనిభమై నామ్నాక్షయాచార్య
చిర జంబూక్ నిటలంబు పోనుసాలుల్ దండప్రణామంబొ న।
ర్చురనాన్ వారె మహానుభావులంట కాశీ॥

మ॥ అఱునై సన్మహిమాఢ్యమై లఘుతరంబై గౌరవంబయ్యుఁ బ్రే
ష్యానుకూలంబయి కామ్యమై ఘనవశిత్వంబై యున్నీశత్వవె
దిన నీదివ్యమహాత్మ్యమంతనుచు వర్ణింతున్ ఘనుల్ నిర్భ
చి నిమేషంబునఁగాంతు రిష్టములు కాశీ॥

శా॥ తానేతానయి తానుగాక తనలోఁ దానయ్యుఁ దాఁదాఁగాక వి।
జ్ఞానాస్థాన నిధాన (మూల) కవిశేషంబై తనుండాన సం।
ధానాధీనతనూనమైన మతి తానే సమహత్త్వంబహో।
శ్రీనాథార్చితపాద సాంబశివ కాశీ॥ 76

శా॥ నానానూను నినున్నినున్ననిన నెన్నెన్నెన్నెనానన ని।
న్నానన న్నెన్నననే ననూనునినునెన్నన్నాను నెన్నెన్నసనా।
నీనానిన్నన నేనునిన్నినసనూనెన్నె మహాత్మ్యంబహో।
శ్రీనాథార్చిత పాదసాంబశివ కాశీ॥ 77

మ॥ తనులోఁ జూచినఁ దానుఁ జూచు వెలిలోఁ దాఁ జూచి లోఁ జూచు త।
న్ననులోఁ జూచు వెలుంగుఁ జూచు వెలిలోనం జూచుఁ దన్జూచు సం।
తను జూచుం గమును నెక్కుడక్కులను ద్రెంచెన్మొదలోఁ జూపుచూ।
చినఁ జూచుం భవదీయ చిన్మహిమ కాశీ॥ 78

శా॥ చూపుం జూపుచినఁ జూచుపున్న మనుజూచుం దర్శలోఁ జూచు లేఁ।
జూపుం జూపిన కోపునేప్పుగను జూచుం జీచునంచోప మిం।
జూపుం ద్రాపుగఁ జూచురూపములఁ జూచున్నిశ్చలానంద ని।
ర్వ్యాపారంతిర్వ్యలుతద్భవన్మహిమ కాశీ॥ 79

శా॥ దూరుం డూరకడూరు డూరముగలో దూరున్న దూరోద్ధతిన్।
దూరన్ దూరకదూరు తేరుగుచు నెందున్దూరులో దారుచున్।
దారున్మీరన కూరకూరకయు లో దారున్మహానంది ను।
న్మీరాకార భవన్మహామహిమ కాశీ॥ 80

మ॥ సృష్టిసమాప్తిన్ జగత్త్రయంగతిని సూనద్ చివ్ను [illegible]।
ఖనివానిర్గుశివాం [illegible] ఖగ లోహిత [illegible]।
[illegible] హంసాలస్త [illegible] యూచార్య [illegible] నా సా।
చ్చిన బ్రహ్మ బప్పిన సాంబశివ కాశీ॥ 81

మ॥ తిసరుణ [illegible] పుగాంచిసత్యమునిముఖ్య [illegible] యంతా [illegible]।
క్క్యనిహాఫ్సిని [illegible] నేయను త్రికాలాభా [illegible] ము యు [illegible] సా।
త్తును సత్యంబు సుంబ జంబ నెడి సింహో గూండి యుక్త [illegible] సా।
గ్గ్నస. తేజః కరమూర్తి సాంబశివ కాశీ॥ 8:

మ॥ ఘనదేహేంద్రియ మానసంబులగని జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థ [illegible]
దిన భాస్వత్ప్రకాశిమించు [illegible] ప్రభత్త్వలోకంబు [illegible] చి।
త్తును [illegible] నిధి భూతి రాసిడి [illegible] మై [illegible]।
గ్గ్న సామ్రాజ్యసమ్మ్య సాంబశివ కాశీ॥ 8

శా॥ [illegible] ప్రకాశంబులు [illegible] సా।
పిత్తా [illegible] సుమాప్తు [illegible] ప్రదా [illegible] ము।
[illegible] సిద్ధ సమ్యగ్దృశా [illegible] చా [illegible] యన।
చిత్తంబు [illegible] కాశీ॥ 8

మ॥ [illegible] చిత్తనికట [illegible] సత్యస్థ [illegible] ము।
ధర సంస్థాన సుహారిన [illegible] సత్త్వస్థమై సత్త్వసూ।
[illegible] భ మహానందంబు సేయందు సు।
స్థిర మై శోభిలునట్టి సాంబశివ కాశీ॥ 8

మ॥ ఘనదేహేంద్రియ మానసాదిగత దీక్షాధ్యక్షు సంసక్తమౌ।
దిన యానందము గాఢమై మొనసినట్టి కుండీభూత విజ్ఞానచే।
తనసద్ చిత్సుఖదీప్తం దన్మయత సత్యబ్రహ్మధీరోక్త సి।
ల్పినదే జాగ్రదధస్తురీయమట కాశీ॥ 86

మ॥ వినికిన్ శబ్దమునందు శబ్దము మనోవిధస్మనో విధి యు।
గ్ధని బుద్ధిన్ ఇదహంకృతిన్నిలిపి శాంతిన్ బొందసూత్రాత్మగో।
నను నై సూనసముల స్మరణప సిలతాసవ్యాకృతిన్వేడ్క సి।
ల్పినదే జాగ్రతిలో దురీయమట కాశీ॥ 87

మ॥ కరిమతన్ సుప్తయు స్వప్నజాగ్రతయు జాగ్రత్స్వప్నమున్ స్వప్నజా।
గ్ర మహాజాగ్రతి బీజజాగ్రతలు మంత్రాంచత్కళావర్ణ వి।
శ్వమహాత్మత్వ పదాశ్రయత్వ మహిమన్ సాధించు సోమయా।
జి మహాజాగ్రతిలో సుషుప్తియట కాశీ॥ 88

మ॥ అతులజ్ఞాన శశాంకచంద్రికల సధ్యాత్మార్థ భూతార్థ నై।
నతికల్హారములన్ బ్రఫుల్లితములొప్పన్ గుప్తసింహాల్లస।
త్ప్రతి బింబత్వముతో డవిచి కలమీదన్ దూగుచున్నట్టి సు।
స్థితమే జాగ్రతిలోని స్వప్నమట కాశీ॥ 89

మ॥ ధృతిసధ్యాత్మ సుధానిధానమయి స్వాధిష్ఠాన స్థైర్యతన్యము।
స్వతినే కోబహుధాప్రవిష్టయనిష న్యాయాచార్యవరోక్తి సి।
ద్ధ్వతకాంతన్యమురీతి పేరుకొనపుంఖీపించి యున్నట్టి సం।
స్మృతియే జాగ్రతిలోని జాగ్రతట కాశీ॥ 90

మ॥ శరభస్కంద సుఖప్రసాదశివ భిక్షైకాంక్ష నాగేశ సుం
దర గంగాధర తాండవేందుశిఖ చిత్రాజ్యాసుకంకాళగో
కరకంఠత్రిగుణాత్మ దక్షిణాదిచక్రందాత్మ పైత్యారి సు
స్థిరశూలీహర సోమలీలజయ కాశీ॥ 91

మ॥ అకలంకాత్మ పదార్థగోచర శుభాచార్యోపదేశప్రియా
ప్రకటాహార్థ నిరూఢగూఢతి సద్బ్రహ్మైక్యలీల బోధపూ
ర్ణ కళానంద సుధానిధి ప్రథితోద్ధీరాచారుస్థ నట్లి నై
ష్ఠికుండేవగు క్షేమి యబ్బిరము కాశీ॥ 92

శా॥ వేదాంతార్థ నిరుక్తనిజ్జగము జీవేశానువాదింబు న
త్త్వాదప్రోద్ధతినుంచు బ్రహ్మమఖిలాంతర్నిష్ఠమైనుంచు ని
ర్వాదాఖండితమోహమించునకు శ్రుతుల్ ప్రామాణ్యముల్ సద్గురు
శ్రీదాక్షిణ్యముగోరు భక్తులకు కాశీ॥ 93

శా॥ సత్త్వాహంకృతినుంచు వేదవిధిపద్ధైకైక విజ్ఞాన సం
తుష్టిన్ సద్గురుభక్తినిందియ జయశ్రోత్వదీక్షా నానందితా
నష్టంభత్వమున నివాతసత దీపప్రిహ ఘేచాతురి
శిష్టాచార సరిష్టపండితులకు కాశీ॥ 94

శా॥ జోహారబ్జభవాండ కోటివినుతా జోహారు వాగీశ్వరా
జోహారాశ్రిత రక్షణప్రముదితా జోహారుమందస్మితా
జోహారబ్జదళేక్షణాంచిత కటాక్షోల్లాస కారుణ్య ద
స్నేహానంద సుధాబ్ధిమయ్యశివ కాశీ॥ 95

శా॥ యావత్కాలము నిజగేహము భవదీయంబంచు నూహింపరో।
తావత్కాలము భక్తిం గిరిజామతిన్ ధ్యానించు శ్రద్ధాన్వితుం।
గవినిస్స్పష్టిని దస్మనోజ్ఞమును సంకీర్తిప్రభావంబుతో।
శైవ త్వచ్ఛివశోభించి ముంచునటు కాశీ॥ 96

మ॥ పరమేశాయ నమోనమస్తుశివ సద్భక్తాయుశాంతాయ తే।
పరమామ్నాయ సదాగ్రగోచర పరబ్రహ్మస్వరూపాయ స।
త్వర జన్మామసముద్రమేయ ప్రణవశబ్దార్థైక వేద్యాయ సు।
స్థిరగౌరీ సహితాయయంచు శివకాశీ॥ 97

మ॥ భవ నారీజభవాద్యమర్త్యగణలోక భవ్యా సదానంద స।
త్త్వ విలాసోన్నత కుండనాభనుత వశ్యానుగ్రహ స్మేరసా।
ర వినోదాశ్రిత రక్షణైకనిరతా రాజీవనేత్రా సదా।
శివ నారీశ్వర సేవ్య సాంబశివ కాశీ॥ 98

మ॥ జయగౌరీరమణీనిరస్తమృత సుధాపారాబ్ధి నిర్లిప్తరం।
గయుతా హాంగ విలాసనందిత శుభాంగాభక్తమందారా స।
త్య యశోరాశిత భవ్య సేవ్యానంద నిత్యాప్యనవ సంన్యాస పు
ష్ప యుతా మాపు డిండిమాబ్ధి సాంబశివ కాశీ॥ 99

మ॥ అరవిందాననయంచు ముద్దుగొని గాఢాలింగన ప్రక్రియన్।
గిరిజన్ జక్కిలిగింతగొల్పి కమనీయంబు నవ్వించుచున్।
గరుణన్ భక్తుల బ్రోచు దేవుడుగా గ్రక్కొంటినానంద సు।
స్థిరగౌరీ రమణీమనోరమణ కాశీ॥ 100

శా॥ ఈపద్యార్థము లాత్మనిల్పినను రేయిన్ నీస్వరూపంబు స
ద్వ్యాపారస్థితినాత్మ రూపకపరబ్రహ్మంబుగా జ్ఞప్తి ని
ష్కాపట్యంబున నిల్పువాఁడు సకలైశ్వర్యస్థితిన్ వర్ధిలున్
శ్రీసత్యాన్వయ భాస్కరార్యనుత కాశీ॥ 101

మ॥ యువసంవత్సర మాఘమాదిశతకంబూహించి యేతన్మహా
శివరాత్రిన్ భవదర్పితంబయి తనర్చెన్ బద్మమాలాకృతిన్
రవిచంద్రాగ్ని సదృక్ సుస్థిరతమై రంజిల్లగాఁజేయు మీ
శివతేజంబు జగద్ధితంబగుట కాశీవిశ్వనాథప్రభూ 102

గద్యము.

ఇది శ్రీరాజశ్యామలాంబా వరప్రసాద లబ్ధ చతుర్విధ కవితాధురంధర
తారక సాంఖ్య మనస్క తత్వాత్మక బ్రహ్మవిద్యా ధురీణ
వాధూలస గోత్ర పవిత్రా పస్తంభసూత్ర నారా
యణామాత్య ప్రపౌత్ర పాపేశ్వరామాత్యపౌత్ర
నారాయణేశ్వరామాత్యసీతమాంబాపుత్ర
శ్రీమద్భాస్కరమంత్రి ప్రణీతంబగు
శ్రీ కాశీవిశ్వనాథ శతకము.

మంగళము.